తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల  కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
13 జూన్ 2026
పేజీలు : 8
Follow :

# మోదీ పుష్కర పాలన ఎట్లుంది..?

- ○ రేకొండలో ఆటో ఎక్కిన 'కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ○ మోదీ 12ఏళ్ల పాలనా విజయాలపై ఆటో డ్రైవర్ కు పుస్తకాలను అందించిన కేంద్ర మంత్రి..
- ○ మోదీ పాలనలో ప్రజలకు ఇష్టమైన కార్యక్రమాలేమిటని ఆరా తీసిన బండి సంజయ్..
- ○ కాంగ్రెస్ పాలనపైనా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి..

**చిగురుమామిడి జూన్ 12(జనంసాక్షి):** నరేంద్రమోదీ 12ఏళ్ల పాలనా విజయాలపై వివరిస్తూ వివిధ వర్గాలను కలుస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం ఆటో డ్రైవర్ ను కలిశారు. ఆటోలో ఎక్కి కాసేపు ప్రయాణించారు.'స్వచ్ఛ పాఠశాల"కార్యక్రమంలో భాగంగా ఉదయం రేకొండ గ్రామానికి విచ్చేసిన బండి సంజయ్ తిరుగు ప్రయాణంలో రేకొండ ఆటో స్టాండ్ వద్ద ఆగారు.కరీంనగర్ వైపు వెళుతున్న ఆటోలో ఎక్కారు.దిలీప్ అనే ఆటో డ్రైవర్ ను పలకరిస్తూ... మోదీ 12ఏళ్ల పాలన ఎట్లుందంటూ ఆరా తీశారు.మోదీ అనేక పథకాలను అమలు చేశారు.ఉచిత బియ్యం మోదీ ఇస్తున్నారు. ఉజ్వల గ్యాస్ ఇస్తున్నారు. గ్రామాలకు రోడ్లన్నీ మోదీ ప్రభుత్వం వేసినవే. జాతీయ రహదారుల పైసలన్నీ కేంద్రానివే. కరీంనగర్ జగిత్యాలకు నిధులు మంజూరు చేశారు.12లక్షల ఉద్యోగాలిచ్చారు. గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున పైసలిస్తున్నారు. ఆ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయి"అని వివరించారు.'దేశంలో 4వేల రోజులకుపైగా పాలన కొనసాగిస్తున్న ఏకైక ప్రధాని మోదీ.ఆయన నిరంతరం పేదల కోసమే పనిచేస్తున్నారు. పేదల పాలిట దేవుడు నరేంద్రమోదీ. ఆటో డ్రైవర్ గా నువ్వు రోజు కనీసం వంద మందినైనా



కలుస్తుంటావ్.రాజకీయాలకు అతీతంగా మోదీ ఈ దేశానికి చేస్తున్న మంచి పనులను చెప్పాలి. మోదీగారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుందాం"అని చెప్పారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపైనా బండి సంజయ్ ఆరా తీశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల అసంత్రుప్తితో ఉన్నారంటూ ఆటో డ్రైవర్ బదులిచ్చారు.ఏ వర్గాలు ఎక్కువగా కోపంగా ఉన్నాయని అడిగితే "మా ఆటో ఎక్కే వాళ్లలో మహిళలు, వృద్దులు కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు"అని పేర్కొనడం గమనార్హం. మోదీ పాలనను ప్రస్తావించగా 'యువకులు, మహిళలంతా మోదీ పాలన బాగుందంటున్నారు. నేను కూడా మోదీ అభిమానినే"అని బదులివ్వడం విశేషం.



## అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ అర్బన్, జూన్ 12 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ అరెపల్లిలో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి, డ్రైనేజీ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం 26వ డివిజన్లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి చేపట్టనున్న పూడికతీత పనులను ప్రారంభించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా పూడికతీత పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి డివిజన్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం పనిచేస్తోందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో 1వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్, 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్ బండారి వేణు, కో-ఆప్షన్ సభ్యులు చిగిరి వెంకటమ్మ , సరిల్ల ప్రసాద్, కొంపల్లి రమణ్, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో

# అవగాహన కార్యక్రమాలు

### రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 12 జనంసాక్షి** రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ దిశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు మార్గనిర్దేశం చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. వరి కోతల సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ మిగతా 2లో

# నర్సింగ్ కాలేజ్ ను సందర్శించిన కలెక్టర్

### విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు ఆదేశం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 12 జనంసాక్షి :** మాక్లూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. కాలేజీ ఆవరణను పరిశీలించిన సందర్భంగా ప్రహరీ లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నర్సింగ్ కాలేజీ వద్ద, పరిసర ప్రాంతాలలో పోలీసులు పెట్రోలింగ్ చేసేలా చూడాలని అన్నారు. తుది దశలో కొనసాగుతున్న నిర్మాణ పనుల నాణ్యతను తనిఖీ చేసి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. యుద్దప్రాతిపదికన పనులను పూర్తి చేయించాలని, విద్యార్థినులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో భేటీ అయ్యారు. విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన డైరీలు, చాక్లెట్లు, బహుమతులను అందించారు. నర్సింగ్ కోర్సు ఎంతో డిమాండ్ కలిగిన చక్కటి కోర్సు అని, ఏకాగ్రతతో ఇష్టంగా చదువుకోవాలని హితవు పలికారు.



కరోనా సమయంలో పారా మెడికల్ సిబ్బంది అందించిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. సేవా భావంతో కూడిన నర్సింగ్ కోర్సు వల్ల ఉద్యోగ అవకాశాలతో పాటు ఆకర్షణీయమైన వేతనాలతో విరివిగా ఉపాధికి లభించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా వంటికి ఒకింత దూరంగా ఉండాలని, ఉన్నత భవిష్యత్తు కోసం ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారి కలలను నిజం చేయాలని, అధ్యాపకులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని విద్యార్థినులకు జాగ్రత్తలు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏవైనా అనుకోని ఘటనలు జరిగితే సఖీ వన్ స్టాప్ సెంటర్ ను సంప్రదిస్తే, వారు అన్ని విధాలుగా వెన్నుదన్నుగా నిలుస్తూ న్యాయం జరిగేలా కృషి చేస్తారని, మీ వ్యక్తిగత గుర్తింపు బయటపడకుండా గోప్యత పాటిస్తారని కలెక్టర్ తెలిపారు. బాలికల రక్షణకు, వారి ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించకూడదని, బంధువులు అయినా సరే లోనికి రాకుండా చూడాలని నిర్వాహకులను, సిబ్బందిని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ శేఖర్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ భూలక్ష్మి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రమాదాలకు కారణం అవుతున్న ఆక్రమణలను సంబంధిత శాఖలు సమన్వయంతో తొలగించాలని సూచించారు. పీ.ఎం రహ్ వీర్, పీ.ఎం రాహత్ కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఆర్ అండ్ బీ ఈ.ఈ అజ్మీర, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఎన్.ఐ.సీ అధికారి మధు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కర్, ఈ-దార్ మేనేజర్ హర్ష, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలల్లో మరమ్మత్తులపై కలెక్టర్ సమీక్ష

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 12 (జనంసాక్షి)**

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న మైనర్ రిపేర్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం తన చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న మైనర్ రిపేర్ పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతిరోజూ సంబంధిత కళాశాలలను సందర్శించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో బాన్సువాడ డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ అంజయ్య, కామారెడ్డి డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకోండి

## అపన్నాస్తం కోసం ఎదురుచూపులు

**ముస్తాబాద్ జూన్12 (జనం సాక్షి)**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దినసరి కూలీ రెక్క ఆడితే డొక్కాడని నిరుపేద కుటుంబం గడ్డం రాజు 40, మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రాజు రోజు లాగా కూలి నాలి చేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తూ జీవితాన్ని గడిపేవాడు తరుణంలో ఎండ తట్టుకోలేక ఒకేసారి కుప్పకూలి పోవడంతో కుటుంబ సభ్యుల సహకారంతో ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలోనే మృతి చెందాడు మృతి నికి భార్య సరిత, కూతుర్లు సానివిక,రియాసీ, ఉన్నారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారు, వారి కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు, సహాయం చేయదలచిన వారు90322759204, ఫోన్ పే చేయగలరు.





# లో వోల్టేజ్ సమస్యకు నూతన ట్రాన్స్ఫార్మార్ ఏర్పాటు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 12 (జనంసాక్షి)**

వేములవాడ మున్సిపల్ పరిధిలో న్యూ అర్బన్ కాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.ఎస్ఈ వేణుమాధవ్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న తక్కువ వోల్టేజ్ సమస్యలను పరిష్కారానికి ప్రస్తుతం ఉన్న ఎస్ఎస్-45/160 కెవిఏ డీటీఆర్ పై లోడ్ తగ్గించేందుకు ఏర్పాటు చేసిన 100 కెవిఏ నూతన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించమన్నారు.

ఈ డీటీఆర్ ఏర్పాటు ద్వారా వినియోగదారులకు మెరుగైన వోల్టేజ్తో నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు.అయన వెంట వేములవాడ డిఈ వెంకటరమణ,ఏడిఈ గంగాధర్, ఏఈ సిద్ధార్థ,విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# వానాకాలం పంటల సాగుపై రైతాంగానికి ప్రభుత్వం అవగాహన కల్పించాలి:బి. మల్లేష్

**బోధన్, జూన్ 12 ( జనంసాక్షి ) :**

నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో వానాకాలం పంటల సాగుపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ బి. మల్లేష్ మాట్లాడుతూ, ఎల్ ని నో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉంటాయన్న వాతావరణ శాఖ ప్రకటిస్తున్నందున ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు పై రైతాంగానికి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బి. మల్లేష్ అభిప్రాయపడ్డారు. నిజామాబాద్ జిల్లాతో పాటు బోధన్ డివిజన్ ప్రాంతంలో కూడా రైతాంగం అలవాటు ప్రకారం ఎప్పటి మాదిరిగా పండించే పంటలకే మొగ్గు చూపుతున్నారని కానీ వాతావరణ నిపుణులు చెబుతున్నట్లు ఎల్ ని నో ప్రభావంతో తగినంత వర్షాలు పడకపోతే రైతాంగం భారీగా నష్టపోయే అవకాశం ఉంటుందని కాబట్టి ఈ విషయం పై రైతాంగానికి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తూ ఏ పంటలను వేయాలో తెలియజేస్తూ విత్తనాలు ఎరువులు పురుగుమందులు ప్రభుత్వమే రైతాంగానికి సప్లై చేయాలని రైతాంగం పండించిన పంటలను గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని భరోసా కల్పించాలని బి.మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి. దేవయ్య, సి.హెచ్ రమేష్, మరియు ఎస్. లక్ష్మయ్య, ఆర్. నాగేష్, లక్ష్మణ్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కేంద్ర మంత్రి చేతుల మీదుగా పురస్కారములు..

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సేవలను ను అభినందించిన కేంద్రమంత్రి..

**చిగురుమామిడి జూన్12 (జనంసాక్షి):**

హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందిస్తున్న సేవలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేదవిద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని ట్రస్ట్ నిర్వాకుడు గంగిశెట్టి జగదీశ్వర్ ను కేంద్రమంత్రి అభినందించారు. శుక్రవారం రేకొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందు గత విద్యా సంవత్సరం 2025-26లో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన 18మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారంలను ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అంద జేశారు. 562మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచిన ఏ యశ్వంత్ రెడ్డి,557మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచిన బి సాత్విక్ రెడ్డిలను ప్రత్యేకంగా కేంద్ర హోం సహాయ శాఖ మాత్యులు,పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చే సన్మానం పొంది,మెమొంటో డిక్షనరీలను అందుకున్నారు.వీరిద్దరూ మోడల్ స్కూల్ చిన్న ముల్కనూరు నందు పదవ తరగతి చదివిన విద్యార్థులు.అనంతరము ప్రతిభ కనబరిచిన మిగిలిన విద్యార్థులకు



డిక్షనరీ,మెమొంటో లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్,పాఠశాల ఉపాధ్యాయ బృందము,ప్రతిభ చూపిన విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజలు పాల్గొన్నారు.





# అన్నారంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

**కామారెడ్డి ప్రతినిధి జూన్12( జనం సాక్షి)**

మండలంలోని అన్నారం గ్రామ రైతు వేదికలో మద్దికుంట, స్కూల్ తండా,రెడ్డిపేట, భట్టుతండా,అన్నారం, జగదాంబ తండా, గొడుగు మర్రి తండా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కామారెడ్డి నియోజకవర్గ గ్రామాలకు చెందిన 26మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమలత, ఆర్ఐ నరేష్ , ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు, బిజెపి నాయకులు, లబ్ధిదారులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన

**పెద్ద కొడప్గల్ జూన్ 12 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో శుక్రవారం ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి పాటల రూపంలో సైబర్ నేరాలు, షి టీమ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ అరుణ్ కుమార్ మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, సోషల్ మీడియాలో వచ్చే మోసపూరితపు లింకులను ఓపెన్ చేయవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నెంబర్ కి, అత్యవసర సమయంలో డయల్ 100 నంబర్ కి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రవీణ్, ఎస్ఐ అరుణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కొరడా

### రెండు ట్రాక్టర్ల స్వాధీనం.. నిందితులపై కేసులు నమోదు

**కరీంనగర్ రూరల్, జూన్ 12 ( జనం సాక్షి)**
జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన పెట్రోలింగ్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, చేగుర్తి గ్రామానికి చెందిన చామనపల్లి శ్రీనివాస్ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్‌లో లోడ్ చేసి కరీంనగర్ వైపు తరలిస్తుండగా తీగలగుట్టపల్లి వద్ద పోలీసులు అడ్డుకొని పట్టుకున్నారు. అదే విధంగా కరీంనగర్ కిసాన్‌నగర్‌కు చెందిన వీర్ల సంపత్ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని చల్మెడ ఆసుపత్రి సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. ఈ రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కేసులను కోర్టుకు పంపించారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే సస్పెక్ట్ షీట్లు కూడా తెరవనున్నట్లు హెచ్చరించారు.





## అజయ్ కుటుంబానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలి: సీఐటీయూ డిమాండ్

**కరీంనగర్ టౌన్, జూన్ 12 ( జనం సాక్షి )**
కరీంనగర్ పద్మనగర్‌లోని కోట జూనియర్ కళాశాల భవనంపై ఏసీ ఏర్పాటు పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఏసీ టెక్నీషియన్ జెరిపోతుల అజయ్ కుటుంబానికి రూ. కోటి నష్టపరిహారం అందించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ డిమాండ్ చేశారు. అజయ్ నాలుగో అంతస్తులో ఏసీ బిగిస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా ఆన్ కావడంతో షాక్‌కు గురై కిందపడిపోయి మృతి చెందాడని ఆయన ఆరోపించారు. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులకు, సహచర కార్మికులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వకుండా కంపెనీ వాహనంలో భవనం నుంచి బయటకు తీసుకువచ్చి గంటసేపు అంబులెన్స్ కోసం వేచి చూడటం తీవ్ర నిర్లక్ష్యమని విమర్శించారు. సకాలంలో ఆస్పత్రికి తరలించి ఉంటే ప్రాణాలు దక్కే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అలాగే భవనంలో పనులు కొనసాగుతుండగానే విద్యార్థులతో కళాశాల నిర్వహించడం చట్టవిరుద్ధమని, ప్రారంభోత్సవం నేపథ్యంలో పనులు త్వరగా పూర్తి చేయాలంటూ కంపెనీ, కళాశాల యాజమాన్యాలు కార్మికులపై ఒత్తిడి తెచ్చాయని ఆరోపించారు. ఈ ఘటనపై సంబంధిత కంపెనీ యాజమాన్యం, భవన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీ యూనియన్ అధ్యక్షుడు జి. సత్యనారాయణ, కార్యదర్శి మహమ్మద్ రఫీ అహ్మద్‌తో పాటు పలువురు నాయకులు, సుమారు 150 మంది ఏసీ టెక్నీషియన్లు పాల్గొని అజయ్‌కు నివాళులర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళలను గౌరవిస్తుంది - బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 12 (జనంసాక్షి)**
ఆన్లైన్ పత్రికల్లో ప్రచురితమైన వార్త కథనాలను కాంగ్రెస్ పార్టీ తరపునమరియు పట్టణ అధ్యక్షునిగా ఖండిస్తున్నామని ఐరేని సందీప్ తెలిపారు. మహిళలపై, వారిని కించపరిచే విధంగా వార్తలు ప్రచురించిన వారిపై మేము కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ ను పత్రికాముఖంగా కోరుతున్నామన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం. అదే విలువలతో మా నాయకుడు షబ్బీర్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న మీకు గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి బహిష్కరిస్తే..ఎవరి మీద అయితే మీరు ఆరోపణలు చేస్తున్నారో ..ఆ నాయకుడే మిమ్మల్ని అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వద్ద తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకొని మహిళగా మిమ్మల్ని గౌరవించి మికు మున్సిపల్ చైర్మన్ గా నియమించి రాజకీయ బిక్ష పెట్టారన్నారు. అలాంటి అవకాశం ఇచ్చిన పార్టీ, నాయకుని పైనే ఆధారాలు లేని ఆరోపణలు చేయడం. నీచ రాజకీయాలకు నిదర్శన మన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ప్రచురితమైన వార్తలను లేదా వ్యక్తిగత అభిప్రాయాలను ఆధారంగా చేసుకుని కామారెడ్డి కాంగ్రెస్ నాయకులపై మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ఆరోపణలు చేయడం పూర్తిగా అనుచితమన్నారు. వాస్తవాలకు విరుద్ధంగా, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా పార్టీ నాయకత్వం, కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడం జరుగుతోందన్నారు. ఇటువంటి చర్యలు కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ నియమావళికి విరుద్ధమన్నారు. స్వ లాభం కోసం రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పై పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్లను వాడుకొని బహిరంగంగా మీడియా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నాయకత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం అత్యంత విచారకరమని క్రమశిక్షణా రాహిత్యానికి నిదర్శనమన్నారు. పార్టీలో ఏవైనా.. విభేదాలు, ఫిర్యాదులు. లేదా అభ్యంతరాలు. ఉంటే వాటిని పార్టీ రాజ్యాంగం ప్రకారం సంబంధిత కమిటీల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు మీకుటుంబ సభ్యుల పై ఫిర్యాదులు పరిశీలనలో ఉన్న అంశాలను మీడియా ముందుకు తీసుకువచ్చి వ్యాఖ్యలు చేయడం పార్టీ నిర్ణయాలను, వ్యవస్థను క్రమశిక్షణను ధిక్కరించినట్లే అవుతుందన్నారు. అంతేకాకుండా, మీరు చేస్తున్న వ్యాఖ్యలు, కార్యక్రమాలు ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా లాభం చేకూర్చే విధంగా ఉండటం వల్ల..మీరు బిఆర్ఎస్ పార్టీకి కొవర్టులుగా పనిచేస్తున్నారనే ఆరోపణలకు బలం చేకూరుతుందన్నారు. మీ వ్యవహారశైలి కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే ప్రయత్నంగా కనిపిస్తోందని పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా దెబ్బతీసే విధంగా మీరు చేసిన నిరాధార ఆరోపణలు పార్టీకి నష్టం కలిగించినట్టేనని భావిస్తున్నామన్నారు. అందువల్ల మీ వ్యాఖ్యలు, చర్యలపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీని కోరనున్నామని అవసరమైతే అధికారికంగా ఫిర్యాదు కూడా సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు భూమని బాలరాజ్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు, రెడ్డి నాయక్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమప్రియ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, మీసాల రమేష్, హనుమాన్ల రవి, భరత్ టింకు, రవి తదితరు పాల్గొన్నారు.



## విద్యాసంస్థను బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసిన విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజుపై కేసు నమోదు

**బోధన్, జూన్ 12 ( జనంసాక్షి ) :**
విద్యా సంస్థను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ శుక్రవారం తెలిపారు. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్‌లోని "చైతన్య వోకేషనల్ కాలేజ్" పేద ప్రజల కోసమే స్థాపించబడిన ఈ విద్యాసంస్థ, గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి ఫిర్యాదులు లేకుండా అన్ని నిబంధనలకు లోబడి సజావుగా నడుస్తోందన్నారు. అయితే, ఒక విద్యార్థి సంఘానికి నాయకుడిగా చెప్పుకుంటున్న నాగరాజు (మొబైల్ నెం. 9948090703) అనే వ్యక్తి, కాలేజీని సజావుగా నడుపుకోవాలంటే తనకు లంచం ఇవ్వాలని కాలేజ్ ఛైర్మన్‌ను డిమాండ్ చేసినట్లు వివరించారు. కళాశాల యాజమాన్యం సదరు డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో, నాగరాజు ఆయనపై కక్ష పెంచుకుని గత ఆరు నెలలుగా నిరంతరం వేధింపులకు గురిచేస్తున్నాడని, తనకు డబ్బులు చెల్లించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, వేధింపులు ఆపనని కాలేజ్ యాజమాన్యాన్ని భయభ్రాంతులకు గురిచేసినట్లు బాధితుడు తెలిపారు. విద్యాసంస్థ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వేదికల్లో తప్పుడు, అసత్యపు సందేశాలను అప్‌లోడ్ చేస్తున్నాడన్నారు. విద్యార్థి సంఘాల పేరు వాడుకుంటూ విద్యాసంస్థలను బెదిరించి, డబ్బులు వసూలు చేసే ఇలాంటి చర్యలను పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని భోజనం పట్టణ సీఐ వెంకటనారాయణ స్పష్టం చేశారు. ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపి, నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, ఇలాంటి బెదిరింపులు లేదా వసూళ్లకు గురయ్యే ఏ విద్యాసంస్థ అయినా తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని పట్టణ సిఐ వెంకటనారాయణ కోరారు.

## ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి - సర్పంచ్ రమాదేవి

**ఎలిగేడు,జూన్ 12(జనంసాక్షి) :**
మండలం లోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో సానిటేషన్ లో భాగంగా 4 రకాల చెత్త అవగాహన కార్యక్రమం పై గ్రామ సర్పంచ్ రమాదేవి సంపత్ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం శుభ్రంగా ఉండాలంటే,ప్రతి ఇంటి మహిళ నాలుగు రకాలుగా చెత్తను వేరుచేసి చెత్తను తీసుక పోవు వాహనాలకు అందించాలన్నారు . ఇంటి ఆవరణలో నీటి నిల్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రతతో ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని సూచించారు. ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్,పంచాయతీ కార్యదర్శి అశోక్,వార్డు సభ్యులు ఎడ్ల సతీష్,ఆశ కార్యకర్త స్వరూప,తీట్ల శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# టిఫిన్ బైఠక్ కార్యక్రమం



ముస్తాబాద్ జూన్ 12 (జనం సాక్షి

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన మనబడి -మన బాధ్యత (స్వచ్ఛ పాఠశాల) కార్యక్రమంలో భాగంగ ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గారు కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో దేశంలో విద్య, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత లభిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించేందుకు భారతీయ జనతాపార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిరు బండి సంజయ్ కుమార్ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గత సంవత్సరం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సుమారు 20 వేల సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను సైతం తన వ్యక్తిగత వేతనం ద్వారా చెల్లించడం వారు విద్యార్థుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలియజేశారు . విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించేందుకు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు ఎల్లప్పుడూ ముందుంటారని ఉన్నారు

అలాగే స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం ద్వారా పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ ఆవునూరు గ్రామ సర్పంచ్ నక్క దాసరి రవి పోతుగల్ గ్రామ ఉప సర్పంచ్ కోలా కృష్ణ గౌడ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు ఎదునూరి గోపికృష్ణ, మల్లీశ్వరి మరియు బిజెపి సీనియర్ నాయకులు చిగురు వెంకన్న శ్రీనివాసరావు వరి వెంకటేష్, పున్నం అనిల్ వేణు,బాద నరేష్,రాజేష్,రంజాన్ వెంకటేష్,మద్దికుంట రమేష్,యాదగిరి మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### బి,ఆర్,ఎస్వీ, రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల టౌన్ జూన్ 12 (జనం సాక్షి)**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని బి,ఆర్,ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారికి బి,ఆర్,ఎస్వి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తాగునీటి సమస్యలు, మరుగుదొడ్ల కొరత, తరగతి గదుల సమస్యలు విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధిపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసి నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే బి,ఆర్,ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి,ఆర్,ఎస్వీ నాయకులు మట్టేశ్రీనివాస్, అరెల్లి వినయ్, సదుల శేఖర్, అనుముల శివ,శశి,రాజు, తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో ఘోర ప్రమాదం.. యువతికి తీవ్ర గాయాలు

### తక్షణమే స్పందించిన సీఐ సృజన్ రెడ్డికి అభినందనల వెల్లువ


**కరీంనగర్ టౌన్, జూన్ 12 ( జనం సాక్షి)**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు దిగి రోడ్డు దాటుతున్న ఓ యువతిపై వేగంగా వచ్చిన జేసీబీ క్రేన్ దూసుకెళ్లడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కుక్కల గూడూరుకు చెందిన యువతి బ్యూటీషియన్ కోర్సు కోసం తరచూ కరీంనగర్‌కు రాకపోకలు సాగిస్తుంటుంది. ఈ క్రమంలో కరీంనగర్‌లో బస్సు దిగిన అనంతరం రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన క్రేన్ వాహనం ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువతి ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రురాలి పరిస్థితి విషమంగా ఉండటంతో అంబులెన్స్ కోసం వేచి చూడకుండా తన పోలీసు వాహనంలోనే ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

సీఐ సృజన్ రెడ్డి చూపిన సమయస్ఫూర్తి, మానవత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగానే కాకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి బాధితురాలికి సకాలంలో సహాయం అందించారని పలువురు కొనియాడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఐపై అభినందనల వెల్లువ కొనసాగుతోంది.

ప్రమాదానికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

## మన బడి మన బాధ్యత.. భాజపా ఆధ్వర్యంలో గదుల శుభ్రం..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 12 (జనంసాక్షి) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు మనబడి మన భద్రత అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపురం హైస్కూల్లో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్కూలు గదులు, గ్రౌండ్ పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం భాజపా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో భాగంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం తిప్పాపురం స్కూల్లో నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ,పరీక్ష ఫీజులు చెల్లించడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ మాట్లాడుతూ నా వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాల శుభ్రపరిచే కార్యక్రమానికి మొదటగా శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రీకరం చుట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం ఇన్చార్జి ఎర్రనీ మహేష్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్లమెంట్ పరిధిలో జరగని అభివృద్ధి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో జరుపుతూ నిరుపేద ప్రజలకు ఎప్పటికీ ఏదో ఒక సాయం అందించే కేంద్రమంత్రి బండి సంజయ్ సూచనల మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, వంగల శ్రీనివాస్, భాజపా నాయకులు రేగుల రాజ్ కుమార్, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హనుమాన్లు, నామాల శేఖర్ బిల్ల కృష్ణ, వివేక్ రెడ్డి, రేగుల శ్రీకాంత్ చిక్కుడు మల్లేశం,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన సాయి ప్రసాద్

**పిట్లం జూన్ 12(జనం సాక్షి)**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కామారెడ్డి జిల్లా కార్యవర్గంలో జాయింట్ సెక్రెటరీ గా ఎన్నికైన నగులూరి సాయి ప్రసాద్ ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎన్నికల అధికారి లస్కర్ సత్యనారాయణ అధ్యక్షతన వహించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సమక్షంలో నగలూరి సాయి ప్రసాద్ చే ప్రమాణం చేసి జిల్లా జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ సాయి ప్రసాద్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, కోసం నిరంతరం కృషి చేస్తానని యూనియన్ బలోపేతానికి అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం సభ్యులు, మండల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ చక్రేశ్వర శివాలయంలో పూజ సామాగ్రికి వేలం

**బోధన్, జూన్ 12 ( జనంసాక్షి ) :**

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో శుక్రవారం నిర్వహించిన పూజ సామాగ్రి వేలంను నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు తెలిపారు. బోధన్ శివాలయంలో కొబ్బరికాయల దుకాణము, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు రెండు సంవత్సర కాలానికి బహిరంగ లీజు వేలము నిర్వహించగా లీజ్ లైసెన్స్ వేలము పాటలో నలుగురు డిపాజిట్ చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నలుగురు వేలం పాటలో సంవత్సరానికి లక్షా 50 వేల రూపాయలు రెండు సంవత్సరాలకు గాను మూడు లక్షలకు దేవిగల్లికి జి .రాజు అత్యధిక పాట పాడి పాటను దక్కించుకోవడం జరిగిందని ఆలయ ఈవో రాములు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాతా రెడ్డి స్పష్టం చేశారు.



# యూరియా కోసం పడిగాపులు..

## 'రైతే రాజు' నినాదం కాగితాలకే పరిమితం!

**సిరికొండ, జూన్ 12 (జనం సాక్షి):**
సిరికొండ మండల పరిధిలోని పెద్ద వాల్గొట్ పీఏసీఎస్ శాఖలో యూరియా పంపిణీ సందర్భంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగా బుకింగ్ చేసుకున్నప్పటికీ ఎరువుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి మూడు బస్తాల యూరియా అందించాల్సి ఉండగా ప్రస్తుతం రెండు బస్తాలకే పరిమితం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.మొదటి దఫా యూరియా పంపిణీకే ఇంత ఇబ్బంది ఎదురవుతుంటే, రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాప్ ద్వారా కొందరు రైతులకు మూడు, నాలుగు దఫాల్లో యూరియా బుకింగ్ చేసుకోవాలని సూచనలు వస్తున్నాయని, నాలుగో దఫా యూరియా వచ్చే సమయానికి పంటకు అవసరమైన కీలక దశ ముగిసిపోతుందని చెబుతున్నారు. "పంటకు అవసరమైన సమయంలో యూరియా అందకపోతే, తర్వాత ఇచ్చే యూరియాను తీసుకుని ఏమి చేసుకోవాలి?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.
యూరియా పంపిణీ సందర్భంగా రైతుల



మధ్య స్వల్ప తోపులాటలు చోటుచేసుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఖరీఫ్ సాగు పనులు జోరుగా సాగుతున్న సమయంలో రైతులు ఎరువుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.
మరోవైపు జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా అమ్మకాలలో ఎలాంటి లింకులు పెట్టవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కొందరు ప్రైవేట్ డీలర్లు మాత్రం రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూరియా బస్తాపై రూ.267 ధరతో బిల్లు ఇస్తూ, రైతుల నుంచి రూ.280 నుంచి రూ.300 వరకు వసూలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ అదనపు ధరలు వసూలు చేస్తున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు."రైతే రాజు" అని ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు చెబుతున్న మాటలు కేవలం పత్రికల ప్రకటనల్లో, ట్రాక్టర్లపై రాసే నినాదాల్లో, సినిమా డైలాగ్‌ల్లో, రాజకీయ ప్రసంగాల్లో మాత్రమే కనిపిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి రైతు యూరియా కోసం క్యూల్లో నిలబడి, అదనపు ధరలు చెల్లించి, పంటకు అవసరమైన సమయంలో ఎరువుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సకాలంలో, సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ డీలర్ల అక్రమ వసూళ్లను అరికట్టి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్లు
# పెంచుటకు ఇంటింటి ప్రచారం

**మల్లాపూర్ జూన్ 12(జనంసాక్షి)**
రానున్న 2026- 27 విద్యా సంవత్సరానికి గాను మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల పెంచుటకు ఊరూరు, గడపగడప తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకతలు తెలియజేస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకతలు: సువిశాలమైన తరగతి గదులు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్ కోర్స్ పూర్తి ఉచితం. అనుభవజ్ఞులైన అధ్యాపకులు. ప్రభుత్వం కలీ పించే ఉచిత మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం, త్రాగడానికి ఫిల్టర్ వాటర్. వీటితోపాటు క్లాసులో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ,అన్ని విషయాలు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలియజేస్తూ గొర్రెపల్లి, వివిరావుపేట్, రేగుంట, రాఘవపేట్, మల్లాపూర్ మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో అధ్యాపకులు సంతోష్ కుమార్, నంచర్ల రాజేష్ రాజేందర్ మహేష్ శ్రీనివాస్ నరేష్ పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణకు హెల్మెట్.. ఆస్తి రక్షణకు అప్రమత్తత అవసరం: ఎస్సై రామకృష్ణ

సిరికొండ, జూన్ 12 (జనం సాక్షి):
మండలంలోని చీమనపల్లి గ్రామంలో సిరికొండ ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నిబంధనలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ప్రాణ రక్షణ కవచంలా పనిచేస్తుందని, ప్రమాదాల సమయంలో తలకు తీవ్రమైన గాయాలు కాకుండా కాపాడుతుందని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు మాత్రమే కాకుండా వెనుక కూర్చునే వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించాలని కోరారు.అదేవిధంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. బ్యాంకు అధికారులు, పోలీసులమని చెప్పి ఫోన్ చేసే గుర్తు తెలియని వ్యక్తులను



నమ్మవద్దని, ఓటీపీలు, ఏటీఎం పిన్ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లెం నర్సయ్య, ఉప సర్పంచ్ ఎనుగు రాజేందర్, కార్యదర్శి అనీష్, సూరని రాజు, అన్వేష్, మిల్క్ మహేష్, ఆల్మల నరేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత నివారణకు చర్యలు తీసుకోవాలి

## తహసీల్దార్‌కు బీజేపీ కిసాన్ మోర్చా వినతి

**సిరికొండ, జూన్ 12 (జనంసాక్షి):**
మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా



నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిరికొండ తహసీల్దార్‌కు బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చౌటుపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు పనులు జోరుగా కొనసాగుతున్న సమయంలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో సాంకేతిక సమస్యల కారణంగా రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బుక్ చేసుకున్న రైతులకు కూడా సకాలంలో యూరియా అందక పంటలకు ఎరువులు వేయడంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. యూరియా పంపిణీ విధానాన్ని మరింత పారదర్శకంగా నిర్వహించి, స్థానిక సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపించాలని తహసీల్దార్‌కు సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, బాబురావు, లింబా గౌడ్, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతుల చేతికి ఆధునిక సాంకేతికత..

## పెద్ద వాల్గొట్‌లో యం సి పి యంత్రాల పంపిణీ

**సిరికొండ , జూన్ 12 (జనం సాక్షి):**
వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను రైతులకు చేరవేసి సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద వాల్గొట్ గ్రామ రైతులకు మల్టిపుల్ క్రాప్ ప్లాంటర్ (యం సి పి ) యంత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, యం సి పి యంత్రాల ద్వారా రైతులు తక్కువ సమయంలోనే వివిధ రకాల పంటల విత్తనాలను నాటుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో కూలీల కొరత సమస్య కొంతవరకు తగ్గడమే కాకుండా, సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను గ్రామీణ రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచడమే డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ లక్ష్యమని వివరించారు. యంత్రాల వినియోగం, నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించి వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ యంత్రాల ద్వారా విత్తనాల నాటడం వేగవంతంగా, సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు.ఈ



కార్యక్రమంలో రెడ్డిస్ ఫౌండేషన్ మండలం కో ఆర్డినేటర్ చందన్ రైతులు జగిరపు సురేందర్ రెడ్డి, గంగానర్సయ్య , ఆలా సురేందర్ పోతునూర్ తదితరులు పాల్గొన్నారు. ఫౌండేషన్ చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను అభినందించిన రైతులు, ఇలాంటి ఆధునిక వ్యవసాయ పరికరాలు మరింత మంది రైతులకు అందించాలని కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అన్నదమ్ములను సన్మానం

**మల్లాపూర్ జూన్12 (జనంసాక్షి)**
మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన నాగంపేట్ నవీన్ ఏఆర్ కానిస్టేబుల్, నాగంపేట్ నితీష్ అగ్ని వీర్ అను ఇద్దరు అన్నదమ్ములు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఎంతో గర్వకారమని గ్రామ సర్పంచ్ గొండ రాజేందర్ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఆయనతోపాటు నల్ల రాజేందర్,సుద్ద పెల్లి మనోహర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# గన్నేరువరం మండల శాఖ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్

## నేడు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్

**గన్నేరువరం, జూన్ 12 (జనంసాక్షి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆదేశానుసారం భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండలం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్థానిక హై స్కూల్ గ్రౌండ్ గన్నేరువరం లో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ పాల్గొని పార్టీ నాయకుల కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేపు అనగా 13-06-2026 న నిర్వహించనున్న స్వచ్ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని అన్నారు. అలాగే స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో



భాగస్వాములను చేసి, పాఠశాలల పరిశుభ్రత, అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సమాజంలోని ప్రతి వ్యక్తి పాఠశాలల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే భావితరాలకు మెరుగైన విద్యా వాతావరణం అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అరికాంతపు అనిల్, మచ్చ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శిలు పుల్లెల రాము, బొమ్మిడి సురేందర్ రెడ్డి, కార్యదర్శి బూట్ల సంపత్, కార్యవర్గ సభ్యులు జాలి శ్రీనివాసరెడ్డి నందికొండ సురేందర్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకుడు మునిగంటి లింగయ్య, కార్యకర్తలు గట్టు కిషన్, బోగిని వేణు, చింతల శ్రీనివాస్, బోయిని మధు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లు తెగిపడి మూడు గేదెల మృతి..

- బాధిత రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి..
- ఎన్ పీ డీ సీ ఎల్ అధికారులను కోరిన కార్పొరేటర్ ఆవుల శ్యామని-రమేష్..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ గ్రామంలో శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురు గాలుల కారణంగా విద్యుత్ లైన్ దెబ్బతిని మూడు విలువైన గేదెలు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే, గోదావరి ఒడ్డున ఉన్న వ్యవసాయ పొలాల వద్ద ఎస్ఎస్-37/63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన ఎల్.టి. లైన్‌లోని పిన్ ఇన్సులేటర్ ఈదురు గాలుల ధాటికి దెబ్బతింది. దీంతో విద్యుత్ వైర్లు తెగి పొలాల్లో పడిపోయాయి. అదే సమయంలో మేతకు వెళ్లిన సుందిళ్ల గ్రామానికి చెందిన రైతులు సుంకరి బాలకృష్ణకు చెందిన రెండు సూడి గేదెలు, సుంకరి రమేష్‌కు చెందిన ఒక సూడి గేదె తెగి పడిన విద్యుత్ తీగలను తాకి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి.మృతి చెందిన గేదెల అం చనా విలువ సుమారు రూ.3.10 లక్షలుగా అధికారులు, రైతులు పేర్కొన్నారు. ఇందు లో సుంకరి బాలకృష్ణ కు చెందిన రెండు గేదెల విలువ రూ.1.60 లక్షలు కాగా, సుంకరి రమేష్‌కు చెందిన



గేదె విలువ రూ.1.50 లక్షలుగా అంచనా వేశారు. ఘటన సమాచారం అందుకున్న 6వ డివిజన్ కార్పొరేటర్ ఆవుల శ్యామని రమేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఎన్ పీ డీ సీ ఎల్ లైన్‌మెన్‌కు సమాచారం అందించారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించారు. వెటర్నరీ వైద్యులు మృతి చెందిన గేదెలకు పంచనామా నిర్వహించి, రైతుల సమక్షంలో వాటిని పూడ్చిపెట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల శ్యామని రమేష్ మాట్లాడుతూ, విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన పాడి గేదెల పూర్తి అంచనా విలువ మేరకు బాధిత రైతు లకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఎన్ పీ డీ సి ఎల్ అధికారులను డిమాండ్ చేశారు. రైతుల పక్షాన తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రైవేట్ స్కూళ్లలో డిఎఫ్ఆర్ సి, గవర్నింగ్

# బాడీలు ఏర్పాటు చేయాలి

## కలెక్టర్‌కు సీఐటీయూ వినతి

**కరీంనగర్ టౌన్, జూన్ 12 ( జనం సాక్షి)** జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ, పారదర్శకత, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం వెంటనే డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేటరీ కమిటీ (డిఎఫ్ఆర్ సి) ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రైవేట్ పాఠశాలలో గవర్నింగ్ బాడీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ చిత్రా మిత్రాకు వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో సుమారు 95 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని, వారి తల్లిదండ్రులు, అలాగే ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. విద్యాశాఖ జారీ చేసిన జి.ఓ.ఎమ్ఎస్. నో.1,జి.ఓ.ఎమ్ఎస్. నో.91, మెమో నో.6986/ఎస్ఈ. జెనల్ ఎల్/2023 నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.విద్యాశాఖ నిబంధనల ప్రకారం ప్రతి విద్యాసంస్థ బ్రాంచ్‌లో ఆరుగురు సభ్యులతో గవర్నింగ్ బాడీ ఏర్పాటు కావాలని, అందులో యాజమాన్య ప్రతినిధులతో పాటు ఉపాధ్యాయులు, పేరెంట్-టీచర్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రుల ప్రతినిధులు ఉండాలని తెలిపారు. అయితే జిల్లాలోని చాలా ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నిబంధనలు అమలులో లేవని ఆరోపించారు.అలాగే గవర్నింగ్ బాడీలు ప్రతి ఏడాది కనీసం మూడు సార్లు సమావేశమై ఫీజుల నిర్ణయం, పాఠశాల అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, చాలా విద్యాసంస్థల్లో ఈ విధానం అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఫీజుల నిర్ణయంలో ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలు, మౌలిక సదుపాయాలు, నిర్వహణ ఖర్చులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం యాజమాన్యాలు ఏకపక్షంగా ఫీజులు నిర్ణయిస్తున్నాయని విమర్శించారు. ప్రతి విద్యాసంస్థ తన ఆర్థిక లావాదేవీల వివరాలను సంబంధిత విద్యాధికారులకు సమర్పించాల్సి ఉండగా, చార్టర్డ్ అకౌంటెంట్ ఆడిట్ నివేదికలను కూడా అందజేయాల్సిన నిబంధన అమలులో లేదని తెలిపారు. అలాగే బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు స్టాఫ్ సెలక్షన్ కమిటీ ద్వారా జరగాల్సి ఉన్నప్పటికీ, చాలా చోట్ల నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరుగుతున్నాయని ఆరోపించారు.జి.ఓ.ఎమ్ఎస్. నో.91, ప్రకారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, జిల్లా ఆడిట్ అధికారులతో కూడిన డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేసి, పాఠశాలలు ప్రతిపాదించే ఫీజులను పరిశీలించి తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది ఫీజులను నిర్ణయించాలని సీఐటీయూ నాయకులు గుర్తు చేశారు. డీఎఫ్ఆర్‌సీ నిర్ణయించిన ఫీజులనే ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేయాలని స్పష్టం చేశారు.విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజుల్లో 50 శాతం బోధన, బోధనేతర సిబ్బంది వేతనాలకు, 15 శాతం పీఎఫ్, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ వంటి సంక్షేమ పథకాలకు వినియోగించాలని నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల ప్రకారం నాన్-టీచింగ్ సిబ్బంది, స్కూల్ బస్సు, వ్యాన్ డ్రైవర్లకు తగిన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో వెంటనే డిఎఫ్ఆర్ సి ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో గవర్నింగ్ బాడీలు ఏర్పాటు చేయాలని, ట్యూషన్ ఫీజులను నియంత్రించి తగ్గించాలని, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి మెరుగైన వేతనాలు కల్పించాలని సీఐటీయూ నాయకులు కలెక్టర్‌ను కోరారు.ఈ వినతిపత్రాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి సమర్పించారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**మల్లాపూర్,జూన్12(జనంసాక్షి)** మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పట్నం సాయమ్మ భర్త గంగాధర్, 46సం,ఎస్ సి- మాదిగ రత్నాపూర్ ఆమె భర్త మృతుడు పట్నం గంగాధర్ తండ్రి నడిపి మల్లయ్య, 50 సం, ఎస్ సి – మాదిగ గ్రామం రత్నపూర్ అను అతడు గత కొంతకాలంగా అయిలాపూర్ గ్రామానికి చెందిన గోనె మురళి అను అతనికి ఉన్న సిరిపూర్ గ్రామ శివారులోని ఫామ్ ఆయిల్ తోటకు పనుల గురించి జీతం ఉన్నాడు.ప్రతిరోజు ఉదయం పూట పనికి వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి వస్తాడు. ఎప్పటి లాగే ఈ రోజున ఉదయం పనికి వెళ్ళినాడు. సిరిపూర్ గ్రామ శివారులో ఉన్న డి -29 కెనాల్ లో ఫామ్ ఆయిల్ తోటకు నీటి పారుదల కొరకు పెట్టు కున్న కరెంటు మోటార్ దానికి



సంబంధించి పాకిన్ త్రాడు రిపేర్ చేస్తుండగా ప్రమాదవశత్తు కరెంటు షాక్ వచ్చి అక్కడికి అక్కడే మృతి చెందినాడు అని మృతిని భార్య ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గా మల్లాపూర్ ఎస్ ఐ ఏ .అనిల్ తెలిపినారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జూనియర్ కళాశాలల సందర్శన

**కరీంనగర్ టౌన్, జూన్ 12, ( జనం సాక్షి)** కరీంనగర్‌లో ప్రజా పాలన?ప్రగతి ప్రణాళిక అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్) అధ్యాపక బృందం ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలు మరియు సైన్స్ వింగ్‌ను సందర్శించి విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా కళాశాలలో అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సులు, ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్ వనరులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్ అవకాశాల గురించి వివరించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బి.కాం (రిటైల్ ఆపరేషన్స్), బి.కాం (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బి.ఎస్సీ (హెల్త్ కేర్)




ఏఈడీపీ కోర్సుల ప్రత్యేకతలను విద్యార్థులకు తెలియజేశారు.దోస్త్ కోఆర్డినేటర్ డా. ఆర్. రామకృష్ణ మాట్లాడుతూ దోస్త్ మూడో విడత అడ్మిషన్ల నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, జూన్ 15 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకుని ఉన్నత విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొనగా, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, అడ్మిషన్ కమిటీ కోఆర్డినేటర్ డా. కె. సురేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్‌లు, ఇతర అధికారులు అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## ఖమ్మం జిల్లా లో చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితున్ని ఖటినంగా శిక్షించాలి:- చాతల శివ

**సుల్తానాబాద్,జూన్ 12(జనంసాక్షి) :**



ఖమ్మం జిల్లా. తల్లంపాడు గ్రామానికి చెందిన చిన్నారిపై అత్యాచారం జరిపి హత్య యత్నానికి పాల్పడిన గౌస్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘం నేతల శివ కోరారు. శుక్రవారం చాతల శివ విలేకరులతో మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా తల్లపాడు గ్రామానికి చెందిన(చాకలి కులస్థుల) దంపతుల 12 ఏళ్ల చిన్నారి తో కలిసి, ఖమ్మం రాపర్తి నగర్ లోని జీ ఫ్రైడ్,అపార్ట్మెంట్లో పనిచేసుకుంటున్న వారి తాత అమ్మమ్మ గార్ల దగ్గరకు వేసవి సెలవులకు వెళ్లిందని,అదే అపార్ట్మెంట్లో రెండవ ఫ్లోర్ లో ఉంటున్న 42 ఏళ్ల వయసున్న గౌస్ పాషా, ఆ చిన్నారిని అపార్ట్మెంట్ పైకి తీసుకువెళ్లి రెండు చేతులు కట్టివేసి దారుణంగా, అత్యాచారం చేసి అత్యంత ఘోరంగా,ఇబ్బందులకు గురిచేయడం దారుణమన్నారు. ఈ,సంఘటన సభ్య సమాజానికే సిగ్గుచేటని చాతల శివ హెచ్చరించారు.బయట వారికి తెలుస్తుందని భయంతో, తప్పును దాచి పెట్టే నెపంతో ఆ చిన్నారిని చంపుదామని,అపార్ట్మెంట్ పైనుండి కిందికి తోసెయ్యడంతో,ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం అత్యంత విషమంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పూర్తిగా లోపల అవయవాలన్నీ కూడా విరిగిపోయి, చిన్నారి అపస్మారక స్థితిలో ఉందని,ఈ నేరానికి పాల్పడిన గౌస్ పాషా ను ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో,కేవలం కేసు నమోదు చేసి, తూతు మంత్రంగా పోలీసులే నిందితుడికి రక్షణ కల్పిస్తున్నారని చాతల శివ ఆరోపించారు.నిందితుడిని కఠినంగా శిక్షించేంతవరకు ఉపేక్షించేది లేదన్నారు.ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని చాతల శివ హెచ్చరించారు. పోలీసు ఉన్నతాధికారులు ఇలాంటి వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి నెలరోజుల జైలు శిక్ష సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్

**సుల్తానాబాద్,జూన్ 12 (జనంసాక్షి) :**



పట్టణం లోని మార్కండేయ కాలనీకి చెందిన సల్ల కుమార్ అనే వ్యక్తి తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడటంతో సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ అట్టి వ్యక్తిని గుర్తించి ఈరోజు కోర్టు నందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ దుర్గం గణేష్ నిందితునికి నెల రోజుల జైలు శిక్ష విధించడం విధించారు.ఈ సందర్భంగా సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం వల్ల ప్రజల ప్రాణాలకు నష్టం జరగడంతో పాటు, బాధితుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, ఎవరు కూడా తాగి వాహనాలు నడపవద్దని,అలా నడిపినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శిక్ష పడటంలో ప్రముఖ పాత్ర పోషించిన కానిస్టేబుళ్లు రేణుక, దేవరాజు,లను సిఐ రంజిత్‌రావు అభినందించారు.

## గర్రెపల్లిలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక దాడులు

**- ఇద్దరు మహిళల అరెస్ట్.. 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లం స్వాధీనం**

**సుల్తానాబాద్,జూన్ 12 (జనంసాక్షి) :**



గర్రెపల్లి గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. గుడుంబా విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో శుక్రవారం నిర్వహించిన సంయుక్త దాడుల్లో ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసారాయి, 20 కిలోల బెల్లంను స్వాధీనం చేసుకున్నారు.ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ బాబా ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ, గుడుంబా తయారీ, విక్రయం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలపై సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.దాడుల్లో సుల్తానాబాద్ ఎస్సై చిరంజీవి, కరీంనగర్ అర్బన్, తిమ్మాపూర్, రూరల్ ఎక్సైజ్ సిబ్బందితో పాటు సురేష్,ఆసిఫ్,అనిల్,శ్రీనివాస్,కోటేశ్వర్, చైతన్య, రవి, స్రవంతి, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత :కరెంటు ఏఈఈ కిషోర్

**సుల్తానాబాద్,జూన్ 12(జనంసాక్షి):**

సుల్తానాబాద్, నారాయణపూర్, సబ్-స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, లైన్ల అత్యవసర మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుంది.ఉదయం 09:30 గంటల నుండి 11:00 గంటల వరకు,సుల్తానాబాద్ నారాయణపూర్ సబ్-స్టేషన్ పరిధిలోని ప్రాంతాల ప్రజలు గమనించాలని ఏ ఈ,ఈ కిషోర్ కోరారు.మెరుగైన సేవల కోసం జరిగే ఈ మరమ్మత్తులకు వినియోగదారులందరు సహకరించగలరని కిషోర్ కోరారు.

## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ కి ఘన సన్మానం

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డా. శ్రీధర్ ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా సుల్తానాబాద్ సీఎస్‌సీకి బదిలీ అయ్యారు. అయితే, పెద్దపల్లి జిల్లాలో ఆయన అందించిన విశిష్ట వైద్య సేవలు, ప్రజలతో పాటు ఉద్యోగ వర్గాల్లో సంపాదించుకున్న మంచి పేరు, పరిపాలనా నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకొని ఆయన బదిలీని రద్దు చేస్తూ తిరిగి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా డా. శ్రీధర్ తన పునర్నియామకానికి సహకరించిన పెద్దపల్లి శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ విజయరామణా రావు కి,అలాగే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష కి, మున్సిపల్ చైర్మన్ నుగిళ్ల మల్లయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షులు మరియు ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీ రంగారెడ్డి కలిసి డా. శ్రీధర్ ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ డా. శ్రీధర్ జిల్లాలో వైద్య రంగ అభివృద్ధికి,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఆయన సహకారంతో జిల్లా ఆసుపత్రి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



## టైలరింగ్ శిక్షణ పూర్తిచేసిన మహిళ అభ్యర్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

**భిక్కనూరు జూన్ 12 (జనంసాక్షి):**

భిక్కనూర్ మండలంలోని అంతంపల్లి గ్రామంలోని అక్షయ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలకు నిర్వహించిన నెల రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి, అక్షయ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ రజిత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు.

**స్వయం ఉపాధితోనే మహిళా సాధికారత**

ఈసందర్భంగా సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.సొంతంగా వ్యాపారాలు ప్రారంభిస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని పిలుపునిచ్చారు.అనంతరం సంస్థ డైరెక్టర్ రజిత రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత మహిళల్లో నైపుణ్యాలను పెంపొందించి,వారిని స్వయం సమృద్ధులను చేయడమే తమ ఆర్గనైజేషన్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.నెల రోజుల పాటు అభ్యర్థులు ఎంతో ఆసక్తితో శిక్షణ తీసుకున్నారని అభినందించారు.ఈకార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు,సంస్థ ప్రతినిధులు, శిక్షణ పొందిన మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశాం:కలెక్టర్

- యాసంగి 2025-26లో 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు
- అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు
- ప్రభుత్వ భూముల ఆక్రమణలను సహించబోము...దశలవారీగా స్వాధీనం
- యాసంగి ధాన్యం కొనుగోళ్లు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), మట్టి రవాణా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఏటీసీ ప్రవేశాలపై మీడియా సమావేశం నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**



రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి యాసంగి ధాన్యం కొనుగోళు ,,మొక్కజొన్న కొనుగోళ్లు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), మట్టి రవాణా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏటీసీ) ప్రవేశాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసి రూ.1,031 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే 93 శాతం చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిపారు.గత పదేళ్లలో ఇదే అత్యధిక వరి కొనుగోలు అని పేర్కొంటూ, 2024-25 యాసంగి సీజన్‌లో 4.01 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరగగా, ఈసారి 4.35 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నట్లు తెలిపారు.సీఎంఆర్ బియ్యం సరఫరాలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 2024-25 ఖరీఫ్‌లో 100 శాతం, రబీలో 95 శాతం, 2025-26 ఖరీఫ్‌లో 39 శాతం, రబీలో 8 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తయినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు డిఫాల్ట్‌లో ఉన్న 10 రైస్ మిల్లులకు బకాయిలు చెల్లించి, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన అనంతరం మాత్రమే ధాన్యం కేటాయించినట్లు తెలిపారు.ధాన్యం రవాణాకు రోజుకు సుమారు 600 వాహనాలను వినియోగించామని, మొత్తం 1.15 కోట్ల గన్నీ సంచులు ఉపయోగించినట్లు తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లుల్లో 6.90 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉండగా, అవసరాన్ని బట్టి ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, కుమురంభీం ఆసిఫాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కూడా అదనపు నిల్వ స్థలాన్ని వినియోగించినట్లు తెలిపారు.జిల్లాలో ఇటుక బట్టీలకు ఎనిమిది చెరువుల నుంచి 13,250 ట్రిప్పుల మట్టి రవాణాకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వసూలు చేసిన రుసుమును ఆయా ప్రాంతాల అభివృద్ధి పనులకు వినియోగిస్తామని చెప్పారు. రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఉచితంగా మట్టిని వినియోగించుకోవచ్చని తెలిపారు. మట్టి దుర్వినియోగం జరగకుండా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లిలో 72 ఎకరాల ప్రభుత్వ భూమిని, నరసింగాపూర్‌లో 48 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విముక్తం చేసినట్లు తెలిపారు. ముత్తారం ప్రాంతంలో కూడా భూముల స్వాధీనం కోసం చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరూ ఆక్రమించవద్దని, ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి,రామగుండం ఏటీసీలలో ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు జూన్ 30 చివరి తేదీగా నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఈ కోర్సుల ద్వారా అనేక మంది విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందారని తెలిపారు. మంథనిలో మరో ఏటీసీకి అనుమతి లభించిందని, భూమి కేటాయింపు పూర్తై త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్, బైక్ రైడర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**
తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కం) ద్వారా, దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్లు మరియు బైక్ రైడర్ల విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 నుండి 45 సంవత్సరాల వయస్సు గలిగి, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత డ్రైవింగ్/రైడింగ్ అనుభవం, ప్రాథమిక ఇంగ్లీష్ మాట్లాడటం, చదవడం తెలిసిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ ఉద్యోగాలకు 100% కమిషన్ ఆధారిత ఆదాయం ఉంటుందని, పనితీరు ఆధారంగా క్యాబ్ డ్రైవర్లకు నెలకు సుమారు ఏ ఇ డి 2,500 నుండి ఏ ఇ డి 4,000 (సుమారు రూ 64,850 నుండి రూ1,03,770) వరకు, బైక్ రైడర్లకు నెలకు సుమారు ఏ ఈ డి 2,500 (సుమారు రూ 64,850) వరకు సంపాదించే అవకాశం ఉంటుందని,దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 25, 2026. ఆసక్తి గల అభ్యర్థులు నోటీసులో ఉన్న ఓ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తుది ఎంపిక అనేది యజమాని అవసరాలు, పత్రాల పరిశీలన, వైద్య పరీక్ష, సిఐ డి/సెక్యూరిటీ క్లియరెన్స్, కంపెనీ నిబంధనలకు లోబడి ఉంటుందని, మరింత సమాచారం కోసం అభ్యర్థులు 9440049520,



9440048590 నంబర్లలో సంప్రదించగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.




# పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యాన్ని విద్యార్థులు గుర్తించి ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలి

## - జిల్లా అటవీ రేంజ్ అధికారి టి.సతీష్ కుమార్

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**
ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు,క్లీనింగ్ ప్రోగ్రామ్, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా అటవీ రేంజ్ అధికారి టి.సతీష్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు "పర్యావరణ పరిరక్షణలో అడవుల ప్రాధాన్యం" అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేదరేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు అడవుల వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవుల కీలక పాత్ర, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో అటవీ సంపద ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రకృతి పట్ల బాధ్యతగా ఉండాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని అటవీ రేంజ్ అధికారి ఏం. వినయ్ నాయక్,తిరుపతి, కొమురయ్య, నరేష్, రహమతుల్లా,అటవీ శాఖ సిబ్బంది,కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. శుక్రవారం ఆయన ఊషన్నపల్లిలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఒక ప్రభుత్వ పాఠశాల నడవాలంటే నెలకు సుమారుగా 8 నుంచి 10 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని, ఆ డబ్బంతా ప్రజలదేనన్నారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో ఉండగా, సుదూర ప్రాంతాలకు వెళ్లి, ప్రైవేటులో చదువుకొనడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. కష్టపడి సంపాదించిన డబ్బును తల్లిదండ్రులు వృధా చేసుకోవద్దని, తమ గ్రామంలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి, అక్కడి ఉపాధ్యాయుల చేత చక్కగా చదువు చెప్పించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు, సాంకేతిక విద్య అందుబాటులో ఉందని, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయుల సేవలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు.

# పెద్దపల్లి జిల్లా వాసికి అర్ధ శాస్త్రంలో డాక్టరేట్

పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ కు చెందిన పడాల శ్రీనివాస్ గౌడ్ శాతవాహన యూనివర్సి టీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఆయన శాతవాహన యూనివర్సిటీ లో ప్రొఫెసర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎకనామిక్స్ విభాగంలో సోషియో -ఎకనామిక్ కండిషన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ లేబర్స్ ఆఫ్



పెద్దపల్లి డిస్టిక్ ఇన్ తెలంగాణ స్టేట్ మీద రీసెర్చ్ చేశారు. దీనిపై సమగ్ర అంశాలను క్రోడీకరించిన ఆయనకు శాతవాహన యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రదానం చేశారు. కాగా శ్రీనివాస్ ఉన్నత విద్యాభ్యాసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఇండియన్ మిషన్ హై స్కూల్ లో జరుగగా, ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల స్నేహితులు, పలువురు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు పూర్తి సహకారం అందించిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ వరప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.1,21,111 విరాళం

## - అందజేసిన శ్రీనివాస్ అరుణ దంపతులు

**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఆలయ రిటైర్డ్ ఏఈఓ



బ్రహ్మన్న గారి శ్రీనివాస్- అరుణ దంపతులు రూ. 1,21,111/- విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పన, దేవస్థాన సేవా కార్యక్రమాల విస్తరణకు తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు. విరాళాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి కి అందజేయగా, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారం, దాతల ఉదారతతో రాజన్న ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం దేవస్థాన ప్రగతికి ఎంతో దోహదపడుతోంది అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం వైద్యాధికారుతో జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్ కుమార్. జాతియ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలని కోరినారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సమన్వయంతో పనిచేయాలని సమయపాలన పాటించాలని విధి



నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతితో ఉన్న సిబ్బందిలోని డాక్టర్ లక్ష్మి భవాని నీ ఇంచార్జ మాత శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారిగా నియమించడం జరిగింది అన్నారు. త్వరలో ప్రారంభమయే స్టాప్ డయేరియా ప్రోగ్రాం కొరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ కార్నర్ డిపోలను ఏర్పాటు చేయాలని కోరారు .డయేరియా వ్యాధిపై ప్రజలలో అవగాహన కలిగించి తగు జాగ్రత్తలు తీసుకునేటట్లు చేయాలని వ్యాధికి గురైన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగు చికిత్సలు తీసుకొని డయేరియా వ్యాధికి గురికాకుండా ఉండాలని ప్రజలను కోరినారూ. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ టార్గెట్ కలిగిన ప్రతి వ్యక్తిని క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు. ప్రజలలో క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించాలని కోరినారు. ఇంచార్జ మాతా శిశు సంరక్షణ అధికారికి డాక్టర్ లక్ష్మీ భవాని మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ నమోదు చేసిన వెంటనే వారికి అందించవలసిన సేవలపై నిర్లక్ష్యం వహించరాదని వ్యాధి నిరోధక టీకాలను మాతా శిశువుకు ఇవ్వడంలో సమయపాలన పాటించాలని తెలిపినారు. 14 సంవత్సరాలు నుండి 15 సంవత్సరాల లోపు ప్రతి ఆడపిల్లలకు హెచ్పి వ్యాక్సిన్ అందేటట్లు చూడాలని కోరినారు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వలన గర్భముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఉంటాదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,డిప్యూటీ డెమో అనిల్ కుమార్,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 10 రోజులు జైలు శిక్ష విధించిన జడ్జి ఎన్ మంజుల

## - మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు

## - ట్రాఫిక్ సిఐ బి శ్రీనివాస్

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**
మద్యం తాగిన మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ పోయే మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే జైలుకెళ్లడం ఖాయమే. మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే



ఆలోచనతో చట్టపరంగా కఠినశిక్షలను విధిస్తున్నారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 6 మందిని శుక్రవారం స్థానిక కోర్టులో హాజరుపర్చాగా. విచారణ జరిపిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్ మంజుల భువనగిరి జిల్లాకు చెందిన శివరాత్రి మల్లయ్య కు 10 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ తెలిపారు. మిగతా 5 మందికి రూ. 5100/- లు జరిమానా విధించినట్లు తీర్పులో పేర్కొన్నారని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి శ్రీనివాస్ తెలిపారు..

# పెంచికల్ పేటలో బడిబాట కార్యక్రమం

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :** బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల పెంచికల్ పేట్ గ్రామంలో ఉపాధ్యాయులు శంషాద్దీన్ తో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ యాదవ్ ఇంటింటికి తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, ఉచిత సౌకర్యాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు మధ్యా హ్న భోజన పథకం, ఉచిత యానిఫామ్స్ తది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన వివరించి పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి శేఖర్, గ్రామ చింతల శ్రీనివాస్, కొత్తపల్లి సతిప్, పొలవేన నాగరాజు ఉపాధ్యాయులు శంకర్, పాల్గొన్నారు.

# మోదీ పాలనలో దేశవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం

○ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది ○ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా చెన్నమనేని వికాస్

**వేములవాడ, జూన్ 12 (జనంసాక్షి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా చెన్నమనేని వికాస్ మీడియా సమావేశం నిర్వహించారు.దేశవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన రంగాల్లో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి అని అన్నారు.58 కోట్లకు పైగా జనధన్ ఖాతాలు తెరిచి ఆర్థిక చేరికను విస్తరించారు.81 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు, కోట్లాది కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత కల్పించారు అన్నారు.4 కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం, హర్ ఘర్ జల్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సదుపాయం అందించారు.పీఎం-కిసాన్, పీఎం ఫసల్ బీమా, పీఎం కుసుమ్ వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచారనీ అన్నారు.ముద్ర యోజన, స్కిల్ ఇండియా, పీఎం విశ్వకర్మ, మేక్ ఇన్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు పెరిగాయి,ఉజ్వల యోజన, బేటీ బచావో-బేటీ పడావో, సుకన్య సమృద్ధి వంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చారు.భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా,వందే భారత్ రైళ్లు,



గ్రామీణ రహదారులు, మెట్రో విస్తరణ, భారత్‌మాల వంటి ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందాయి అన్నారు. జీఎస్టీ, యూపీఐ, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు అమలు చేశారు.తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొంటూ 2026-27 సంవత్సరానికి రూ.5,454 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించిందనీ, రాష్ట్రంలో రూ.85 వేల కోట్లకు పైగా రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్ పీఎం మిత్ర టెక్స్టైల్ పార్క్, జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, రామగుండం ఎరువుల కర్మాగారం వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని చెప్పారు.బీబీనగర్ ఎయిమ్స్, సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం వంటి సంస్థలు తెలంగాణకు కేంద్రం అందించిన ముఖ్యమైన కానుకలని పేర్కొన్నారు.దేశాన్ని అభివృద్ధి చెందిన భారతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ అన్నారు.వెంట జిల్లా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాడి సురేందర్,కౌన్సిలర్ లు మామిండ్ల అమర్ష లక్ష్మీరాజం , వంగల శ్రీనివాస్ ,మాజీ పట్టణ అధ్యక్షులు రేగుల సంతోషబాబు, పట్టణ జనరల్ సెక్రటరీ వివేక్, చందుర్తి మండల అధ్యక్షులు విజేందర్,రూరల్ అధ్యక్షులు పరమేష్,అర్బన్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్స్ జక్కుల తిరుపతి, రామచందర్, వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు మనోజ్ ,రాజకుమార్, హన్మండ్లు, నరేష్, పృథ్వి, తదితరులు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తు గడుగు జూన్ 15వరకు పొడిగింపు

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్
- 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి,జూన్ 12(జనంసాక్షి) :**
2026-27 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్) 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు గడువు జూన్ 15వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 5వ తరగతి (రెసిడెన్షియల్) లో కేటాయించిన 73 సీట్లకు తగినన్ని దరఖాస్తులు రానందున ఇంకొ 20 సీట్లకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లోపు ఉండాలని,ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 15వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నెంబర్లు 9014327045, 9989354155 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వేములవాడ, జూన్ 12 (జనంసాక్షి):**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్, మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు.అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి , డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.వారి వెంట ఏఈవో జి. అశోక్ కుమార్ , ప్రోటోకాల్ , ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.

# దొంగలు వచ్చేసారోచ్

మళ్లీ అన్నదాతలకు మొదలైన హరిగోశ..

కెపాసిటర్లు బోర్ వైర్లు తో ఉడయిస్తున్న దొంగలు..

ఇప్పటికే ఐదు రైతు పంట పొలాల్లో కెపాసిటర్లు మోటర్లు వైర్లు స్వాహా..

పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు ఇచ్చాం బాధితుడు శ్రీధర్...







**గాంధారి జూన్ 12 జనంసాక్షి**
ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మద్దతు ధర రాక రాత్రనకా పగలక రైతన్న ఒకవైపు కష్టపడుతూ ఉంటే ఆ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిన దక్కకపోయినా తిరిగి అదే వ్యవసాయం చేస్తూ ఉంటాడు. మొన్నటి వరకు ఈదురుగాళ్లు వర్షాలు పడి రైతన్న బాగానే నష్టపోయాడు అయినా రైతు బాధపడడం తప్ప చేసింది ఏమీ లేదు ఇది సరిపోదన్నట్టు రైతన్నకు చేదోడు వాదోడుగా ఉండే మోటార్ బావుల వద్ద ఉండే కెపాసిటర్లను మోటార్ వైర్లను దొంగలించడంతో తమ బాధ ఎవరికి విన్నవించుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని ఐదుగురి రైతు వ్యవసాయ పొలంలో జరిగిన యదార్థ సంఘటన.

**కెపాసిటర్లు మోటార్లతో ఉడయిస్తున్న దొంగలు..**

గాంధారి మండలంలోని తిప్పారం కు వెళ్లే దారిలో గల పత్తి శ్రీకాంత్ బాలయ్య లకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలదు అందులో ఒక బోరు మోటారు ఉంది. అదే శివారులో దేశ్పాండే రాకేష్ రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది అంతేకాకుండా పత్తి నర్సింలు కు మూడు ఎకరాల వ్యాసాలు ఉంది పోలింగ్ నాగరాజుకు 5 ఎకరాల వ్యవసాయ భూమి నుండి మేరే నాగయ్యకు ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది ఇదిలా ఉంటే ప్రతి వారికి దాదాపు ఒక్కొక్కరికి ఒకటి నుంచి రెండు మూడు బోర్లు కలవు. ఈ బోర్లు దొంగతనానికి కేబుల్ వైర్లు స్టార్టర్లు ఎత్తుకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యంగానే కనబడుతుంది అని రైతుల ఆరోపణ.

**ఇప్పటికే ఆరుసార్లు వచ్చిన దొంగలు ప్రతిసారి 2000 నష్టం..**

ఇప్పటికీ వారి వారి శివారులో ఆర్లు సార్ దొంగలు పడడంతో స్టార్టర్లు మోటార్ కేబుల్ వైర్లు దొంగలించడంతో రైతులందరి బోరు మోటర్ వైర్లు కెపాసిటర్లు తీసుకెళ్లడంతో ఒక్కొక్కరికి 2000 రూపాయలు పైగా నష్టం వాటిల్లిందని ఇలా ఆరు సార్లు జరగడంతో రైతన్నలు దొంగల బండి నుండి తమ యొక్క మోటారు కెపాసిటర్లు వైర్లను కాపాడుకునేందుకు అరిగోష పడుతున్నారు.

**పోలీస్ స్టేషన్లో కూడా కంప్లైంట్ ఇచ్చాం-రైతు పత్తి శ్రీకాంత్**

ఇలా వరుసగా ఆరు దొంగతనాలు జరుగుతే పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు ఇచ్చామని కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని రైతులు వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే ఆరుకాలం శ్రమించి పండించిన పంటకు కాపాడుకోలేకపోతున్న తరుణంలో ఈ మోటార్ కేబుల్ , కె పాస్టర్లను కాపాడుకునేందుకు నాన్న పాటలు పడుతున్నామని రైతు లు తెలిపారు.



## దివ్యాంగుల పునరావసకేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డి.ఆర్.డి.ఓ

భిక్కనూరు జూన్ 12 (జనంసాక్షి):
భిక్కనూరు మండల కేంద్రంలో గల కామారెడ్డి జిల్లాలో ఉన్న ఏకైక దివ్యాంగుల పునరావస కేంద్రంను శుక్రవారం అడిషనల్ డి.ఆర్.డి.ఓ విజయలక్ష్మి సందర్శించారు,ఈకేంద్రంలో 31మంది దివ్యాంగులు ఉన్నారు,అక్కడ వారికి ఉన్న వసతులను పరిశీలించారు, వారికి కావలసిన అధునాతన పరికరాలతో కూడిన అన్ని వసతులను సమకూర్చుటకు,కావలసిన కార్యాచరణ రూపొందించారు ఈక్రమంలో ఐ.బీ.డీపీఎం శ్రీనివాస్,ఏ.పీ.ఎం సాయిలు, సీ.సీ జయశ్రీ, మండల సమైక్య అధ్యక్షురాలు రాజమణి, మండల సమైక్యసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భిక్కనూరు రైతు వేదికలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ:కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి



భిక్కనూరు జూన్ 12 (జనం సాక్షి):
భిక్కనూర్ మండల కేంద్రంలో గలరైతు వేదికలో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి హాజరయ్యారు,అనంతరం 55 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలుసంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు.కళ్యాణలక్ష్మి పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కుటుంబఅభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్, తహాశీల్దార్ సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, మండల ప్రజాప్రతినిధులు,అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.